–దివ్య శ్రీచందనం సమర్పయామి.

(దివ్య శ్రీచందనార్థం అక్షతాన్ / పుష్పాన్ సమర్పయామి)

అక్షతలు:

ఋక్: శ్రీ ర్మే భజతు అలక్ష్మీర్మే నశ్యతు
మనసః కామ మాకూతిం వాచః సత్య మశీమహి।
పశూనాగ్ం రూపమన్నస్య మయి శ్రీః శ్రియతాం యశః॥
కర్దమేన ప్రజాభూతా మయి సంభవ కర్దమ
శ్రియం వాసయమే కులే – మాతరం పద్మ మాలినీమ్॥
అక్షతాన్ ధవళాకారాన్ శాలీయాన్ తండులాన్ శుభాన్।
అక్షతాన్ మే మయాదత్తం ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్॥
శ్రీ షోడశగౌరీ దేవతాయై నమః – అక్షతాన్ సమర్పయామి.

పుష్పం:

ఋక్: ఓం కర్దమేన ప్రజా భూతా మయి సంభవ కర్దమ।
శ్రియం వాసయ మే కులే మాతరం పద్మ మాలినీమ్॥

పద్మ శంఖ జపాపుష్ప కేతకీ మల్లికాన్వితమ్।
చంపకం జాతిపుష్పం చ గృహ్యతా మమరేశ్వరి॥
నానాకుసుమ నిర్మాణం బహుశోభా ప్రదం పరం।
సర్వభూత ప్రియం శుద్ధ మాల్యందేవి ప్రగృహ్యతాం॥
శ్రీ షోడశగౌరి దేవతాయైనమః
– నానావిధ పరిమళ పత్ర పుష్పాణి సమర్పయామి
(అనేక రకాల పుష్పాలతో పూజించాలి)

॥ అథాంగపూజ ॥

ఓం శ్రీం గౌర్యై నమః	– పాదౌపూజయామి ॥
ఓం శ్రీం పద్మాయై నమః	– గుల్ఫౌ పూజయామి ॥
ఓం శ్రీం శచ్యై నమః	– జంఘేపూజయామి ॥
ఓం శ్రీం సావిత్ర్యై నమః	– జానునీపూజయామి ॥
ఓం శ్రీం విజయాయై నమః	– ఉరూపూజయామి ॥
ఓం శ్రీం జయాయై నమః	– కటింపూజయామి ॥
ఓం శ్రీం దేవసేనాయై నమః	– జఘనంపూజయామి ॥
ఓం శ్రీం స్వధాయై నమః	– నాభింపూజయామి ॥
ఓం శ్రీం స్వాహాయై నమః	– ఉదరంపూజయామి ॥
ఓం శ్రీం మాత్రే నమః	– స్తనౌపూజయామి ॥
ఓం శ్రీం లోకమాత్రే నమః	– వక్షస్థ్సలంపూజయామి ॥
ఓం శ్రీం దిత్యై నమః	– కంఠంపూజయామి ॥

ఓం శ్రీం పుష్ట్యై నమః - స్కంధౌపూజయామి ॥
ఓం శ్రీం తుష్ట్యై నమః - బాహూపూజయామి ॥
ఓం శ్రీం ఆత్మనః కులదేవతాయై నమః - హస్తౌపూజయామి ॥
ఓం శ్రీం బ్రాహ్మ్యై నమః - శ్రోత్రంపూజయామి ॥
ఓం శ్రీం మాహేశ్వర్యై నమః - వక్త్రంపూజయామి ॥
ఓం శ్రీం కౌమార్యై నమః - నాసికాంపూజయామి ॥
ఓం శ్రీం వైష్ణవ్యై నమః - ఓష్ఠౌపూజయామి ॥
ఓం శ్రీం వారాహ్యై నమః - నేత్రేపూజయామి ॥
ఓం శ్రీం ఇంద్రాణ్యై నమః - ఫాలంపూజయామి ॥
ఓం శ్రీం చాముండాయై నమః - చికురాన్ పూజయామి ॥
ఓం శ్రీం బ్రహ్మరూపిణ్యై నమః - శిరః పూజయామి ॥
ఓం శ్రీం మహాగౌర్యై నమః - సర్వాణ్యంగాని పూజయామి ॥

అథగ్రంథిపూజా ॥ తోరగ్రంధిపూజ

ఓం దేవ్యై నమః - ప్రథమగ్రంధి పూజయామి
ఓం కమలోద్భవాయై నమః - ద్వితీయ గ్రంధి పూజయామి
ఓం ఇందుచూడామణ్యై నమః - తృతీయ గ్రంధి పూజయామి
ఓం సర్వలోక జనన్యై నమః - చతుర్థ గ్రంధి పూజయామి
ఓం పుణ్యమూర్త్యై నమః - పంచమ గ్రంధి పూజయామి
ఓం పరమాత్మనే నమః - షష్ఠమ గ్రంధి పూజయామి
ఓం ధర్మకృతాయై నమః - సప్తమ గ్రంధి పూజయామి

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

ఓం సరస్వత్యై నమః - అష్టమ గ్రంధి పూజయామి
ఓం మహాగౌర్యై నమః - నవమ గ్రంధి పూజయామి
ఓం మన్మథవాసిన్యై నమః - దశమ గ్రంధి పూజయామి
ఓం పుణ్యమూర్త్యై నమః - ఏకాదశ గ్రంధి పూజయామి
ఓం శుభ్రవర్ణాయై నమః - ద్వాదశ గ్రంధి పూజయామి
ఓం సరస్వత్యై నమః - త్రయోదశ గ్రంధి పూజయామి
ఓం ధర్మకృతాయై నమః - చతుర్ధశ గ్రంధి పూజయామి
ఓం కనకాభరణాయై నమః - పంచదశ గ్రంధి పూజయామి
ఓం సర్వలోకజనన్యై నమః - షోడశ గ్రంధి పూజయామి

అథః శ్రీ గౌరీ అష్టోత్తర శతనామావళి

ఓం గౌర్యై నమః
ఓం గణేశజనన్యై నమః
ఓం గుహాంబికాయై నమః
ఓం జగన్నేత్రే నమః
ఓం గిరితనూభవాయై నమః
ఓం వీరభద్రప్రసువే నమః
ఓం విశ్వవ్యాపిణ్యై నమః
ఓం విశ్వరూపిణ్యై నమః
ఓం అష్టమూర్త్యాత్మికాయైనమః
ఓం అష్టదారిద్ర్యశమన్యై నమః

ఓం శివాయై నమః
ఓం శాంభవ్యై నమః
ఓం శాంకర్యై నమః
ఓం బాలాయై నమః
ఓం భవాన్యై నమః
ఓం హైమవత్యై నమః
ఓం పార్వత్యై నమః
ఓం పాపనాశిన్యై నమః
ఓం నారాయణాంశజాయైనమః
ఓం నిత్యాయై నమః

ఓం నిర్మలాయై నమః
ఓం అంబికాయై నమః
ఓం హేమాద్రిజాయై నమః
ఓం వేదాంతలక్షణాయై నమః
ఓం కర్మబ్రహ్మమయ్యైనమః
ఓం గంగాధరకుటుంబిన్యై నమః
ఓం మృడాన్యై నమః
ఓం మునిసంసేవ్యాయై నమః
ఓం మాలిన్యై నమః
ఓం మేనకాత్మజాయై నమః
ఓం కుమార్యై నమః
ఓం కన్యకాయై నమః
ఓం దుర్గాయై నమః
ఓం కలిదోషవిఘాతిన్యై నమః
ఓం కాత్యాయన్యై నమః
ఓం భద్రదాయిన్యై నమః
ఓం మాంగల్యధాయిన్యై నమః
ఓం సర్వమంగళాయై నమః
ఓం మంజుభాషిణ్యై నమః
ఓం మహేశ్వర్యై నమః 40

ఓం మహామాయాయై నమః
ఓం మంత్రారాధ్యాయై నమః
ఓం మహాబలాయై నమః
ఓం సత్యై నమః
ఓం సర్వమయ్యై నమః
ఓం సౌభాగ్యదాయై నమః
ఓం కామకలనాయై నమః
ఓం చంద్రార్కాయుత-
తాటంకాయై నమః
ఓం చిదంబరశరీరిణ్యై నమః
ఓం శ్రీచక్రవాసిన్యై నమః50
ఓం దైవ్యై నమః
ఓం కామేశ్వరపత్న్యై నమః
ఓం కమలాయై నమః
ఓం మురారిప్రియార్ధాంగ్యైనమః
ఓం పుత్రపౌత్రవరప్రదాయైః
ఓం పుణ్యాయై నమః
ఓం కృపాపూర్ణాయై నమః
ఓం కల్యాణ్యై నమః
ఓం కమలాయై నమః

ఓం అచింత్యాయై నమః 60
ఓం త్రిపురాయై నమః
ఓం త్రిగుణాంబికాయై నమః
ఓం పురుషార్థప్రదాయై నమః
ఓం సత్యధర్మరతాయై నమః
ఓం సర్వ(సాక్షిణ్యై)రక్షిణ్యై నమః
ఓం శశాంకరూపిణ్యై నమః
ఓం సరస్వత్యై నమః
ఓం విరజాయై నమః
ఓం స్వాహాయై నమః
ఓం స్వధాయై నమః 70
ఓం ప్రత్యంగిరాంబికాయైనమః
ఓం ఆర్యాయై నమః
ఓం దాక్షాయిణ్యై నమః
ఓం దీక్షాయై నమః
ఓం సర్వవస్తూత్తమోత్తమాయై
ఓం శివవాభినామధేయాయై
ఓం శ్రీవిద్యాయై నమః
ఓం ప్రణవార్థస్వరూపిణ్యై నమః
ఓం హ్రీంకార్యై నమః

ఓం నాదరూపాయై నమః 80
ఓం సుందర్యై నమః
ఓం షోడశాక్షరదీపితాయైనమః
ఓం మహాగౌర్యై నమః
ఓం శ్యామలాయై నమః
ఓం చండ్యై నమః
ఓం భగమాలిన్యై నమః
ఓం భగళాయై నమః
ఓం మాతృకాయై నమః
ఓం శూలిన్యై నమః
ఓం అమలాయై నమః 90
ఓం అన్నపూర్ణాయై నమః
ఓం అఖిలాగమసంస్తుతాయై
ఓం అంబాయై నమః
ఓం భానుకోటిసముద్యతాయై
ఓం వరాయై నమః
ఓం శీతాంశుకృతశేఖరాయై
ఓం సర్వకాలసుమంగళ్యైనమః
ఓం సోమశేఖర్యై నమః
ఓం అమరసంసేవ్యాయై నమః

ఓం అమృతైశ్వర్యై నమః 100
ఓం సుఖసచ్చిత్సుధారసాయై నమః
ఓం బాల్యారాధితభూతిదాయై నమః
ఓం హిరణ్యాయై నమః
ఓం సూక్ష్మాయై నమః

ఓం హరిద్రాకుంకుమా-రాధ్యాయై నమః
ఓం సర్వభోగప్రదాయై నమః
ఓం మార్కండేయవరప్రదాయై నమః
ఓం శ్రీనిత్యగౌరీదేవతాయై నమః

ఇతి శ్రీ గౌరీ అష్టోత్తర శత నామావళిః సంపూర్ణమ్

ధూపమ్: (అగరువత్తులు వెలిగించాలి)

ఋుక్: ఓం అపః సృజంతు స్నిగ్ధాని చిక్లీత వస మే గృహే।
ని చ దేవీం మాతర గ్ం శ్రియం వాసయ మే కులే॥
వనస్పతిరసోద్భూతో గంధాఢ్యో గంధ ఉత్తమః।
ఆఘ్రేయః సర్వదేవానాం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్॥
శ్రీ షోడశగౌరీ దేవతాయై నమః - ధూపమాఘ్రాపయామి.

దీపం: (దీపం చూపించాలి)

ఋుక్: అపః సృజంతు స్నిగ్ధాని చిక్లీత వస మే గృహే।
ని చ దేవీం మాతర గ్ం శ్రియం వాసయ మే కులే॥
శ్వేతార్ద్రవర్తి సంయుక్తం గోఘృతేన సమన్వితమ్।
దీపం గృహాణ శర్వాణి భక్తానాం జ్ఞానదాయిని॥
శ్రీ షోడశగౌరీ దేవతాయై నమః - సాక్షాత్ దీపం దర్శయామి.

శ్రీ షోడశగౌరీ దేవతాయై నమః –

ధూపదీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి.

నైవేద్యమ్:

ఋక్: ఓం ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం సువర్ణాం హేమమాలినీమ్।

సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ॥

అన్నం చతుర్విధం స్వాదురసైః షడ్భి సమన్వితమ్।

మయా నివేదితం తుభ్యం నైవేద్యం ప్రతిగృహ్యతామ్॥

శ్రీ షోడశగౌరీ దేవతాయై నమః – నైవేద్యం సమర్పయామి.

(ఒక పుష్పంతో నైవేద్య పదార్థాల మీద నీరు ప్రోక్షిస్తూ)

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం

భర్గోదేవస్యధీమహి ధియో యోనః ప్రచోదయాత్ (అనుచు నైవేద్య పదార్థములపై అరచేతి నుండి నీరు పడునట్లు పూవుతోగాని తములపాకుతోగాని చిలుకరించవలెను) సత్యం త్వర్తేన పరిషించామి (అనుచు నైవేద్య పదార్థముల పాత్రల చుట్టును నీరు పడునట్లు త్రిప్పవలెను). (రాత్రిపూట ఈ మంత్రము – ఋతం త్వా సత్యేన పరిషించామి అని చెప్పవలెను)

అమృతమస్తు అమృతోపస్తరణమసి – (కుడిచేతితో దుర్గాదేవికి ఆపోశనము వేసినట్లు భావించి ఆమెకు చూపిస్తూ అ నీరు పళ్ళెములో వదలవలెను)

రాజాన్నం సూప సంయుక్తం శాకచోష్య సమన్వితం ।

ఘృతభక్ష్య సమాయుక్తం నైవేద్యం ప్రతిగృహ్యతాం ॥

శ్రీ షోడశగౌరీ దేవతాయై నమః (యథాభాగం గుడం, కదళీఫలం, నారికేళం)

షడ్రసోపేత నైవేద్యం సమర్పయామి.

ఓం ప్రాణాయస్వాహా - ఓం అపానాయస్వాహా -
ఓం వ్యానాయస్వాహా ఓం ఉదానాయస్వాహా -
ఓం సమానాయస్వాహా - ఓం బ్రహ్మణే స్వాహా।

(కుడిచేతితో దుర్గాదేవికి చూపాలి)

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి (భోజనము నడుమ నీరు ఇచ్చినట్లు - నీళ్ళు విడిచి పెట్టాలి) అమృతాపిధానసమసి ఉత్తరాపోశనం సమర్పయామి.

(నీరు దేవికి చూపి పళ్ళెములో విడువ వలెను)

హస్తౌ ప్రక్షాళయామి(చేతులు కడుగుట)-పాదౌ ప్రక్షాళయామి (కాళ్లు కడుగుట) - శుద్ధాచమనీయం సమర్పయామి

(ఉద్దరిణితో నీరు దేవికి చూపించి పళ్లెములో విడిచి పెట్టాలి)

పానీయమ్: ఘనసారసుగంధేన మిశ్రితంపుష్పవాసితం।
పానీయం గృహ్యతాం దేవీ శీతలం సుమనోహరం॥
శ్రీ షోడశగౌరీ దేవతాయై నమః
-భోజనానంతరం పానీయం సమర్పయామి.

(ఉద్దరిణితో నీరు దేవికి చూపించి పళ్లెములో విడిచి పెట్టాలి)

తాంబూలమ్:

ఋక్:ఓం ఆర్ద్రాం యః కరిణీం యష్టిం పింగళాం పద్మమాలినీమ్।
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ॥
పూగీఫలం మహద్దివ్యం నాగవల్లీదళైర్యుతమ్।
ఏలాలవంగ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్॥
శ్రీ షోడశగౌరీ దేవతాయై నమః- తాంబూలం సమర్పయామి.

(దేవి పాదాల దగ్గర తాంబూలం ఉంచాలి) (తాంబూలార్థం అక్షతాన్ / పుష్పాణ్ సమర్పయామి)

నీరాజనమ్:

ఋక్: తాం మ అవహ జాతవేదో లక్ష్మీ మనపగామినీమ్।
యస్యాం హిరణ్యం ప్రభూతం గావో
దాస్యోఽ శ్వాన్ విందేయం పురుషానహమ్॥
సమ్రాజంచ విరాజంచాభి శ్రీర్యాచనోగృహే
లక్ష్మీరాష్ట్రస్యయాముఖేత యామాసగ్ం సృజామసి,
సంతత శ్రీరస్తు సమస్తమంగళాని భవంతు,
నిత్య శ్రీరస్తు నిత్య మంగళాని భవంతు।
శ్రీ షోడశగౌరీ దేవతాయైనమః
– ఆనంద కర్పూర నీరాజనం సమర్పయామి
శ్రీ షోడశగౌరీ దేవతాయై నమః –
నీరాజనానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి.
(హారతి కర్పూరం వెలిగించి దేవికి ముమ్మారు త్రిప్పి చూపించి, ఒక్క నీటి బొట్టు విడిచి పెట్టి కళ్ళకు అద్దుకోవాలి. అందరికి చూపించాలి).

మంత్రపుష్పం: (ఒక పుష్పం తీసుకొని చేతితో పట్టుకుని లేచి నిలబడి మంత్రపుష్పం చదువవలెను)

ధాతా పురస్తాద్య ముదాజహార శక్రః ప్రవిద్వాన్ ప్రదిశ శ్చతస్రః।
తమేవం విద్వా నమృత ఇహ భవతి
నాఽ న్యః పన్థా అయనాయ విద్యతే॥
యశ్శుచిః ప్రయతో భూత్వా జుహుయా దాజ్యమన్వహమ్।
శ్రియః పంచ దశర్చం చ శ్రీకామస్సతతం జపేత్॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

జాతవేదసే సునవామ సోమ మరాతీయతో నిదహాతివేదః / సనః పర్షదతి దుర్గాణీ విశ్వానావేవ సింధుం దురితాత్యగ్నిః / తామగ్ని వర్ణాం తపసాజ్వలంతీం, వైరోచనీం కర్మఫలేషు జుష్టాం / దుర్గాం దేవీగ్ం శరణ మహాం ప్రపద్యే సుతరసి తరసే నమః, / అగ్నేత్వం పారయా నవ్యో అస్మాన్ థ్స్వస్తి భిరతి దుర్గాణీ విశ్వా / పూశ్చపృధివీ బహులానఉర్వీ భవాతోకాయతనయాయ శంయోః / విశ్వానినో దుర్గహా జాత వేధస్సింధుం ననావాదురి తాతీ పర్షి, / అగ్నే అత్రివన్మనసా గృణానో స్మాకం బోధ్య వితాతనూనామ్, / పృతనాజితగ్ం సహ మాసముగ్ర మగ్నిగాంహు వేమ పరమాత్సధ స్థాత్ / సనఃపర్షదతి దుర్గాణి విశ్వాక్షామద్దేవో ఆతి దురితాత్యగ్నిః / ప్రత్నోషిక మీడ్యో అధ్వరేషు సనాచ్చ హోతా నవ్యశ్చ స్వత్సిః, / స్వాచాగ్నే తనువంపి ప్రయాస్వా స్మభ్యఇచ్చ సౌభగమా యజస్వ, / గౌభిర్జుష్ట మయుజోనిషఙక్తం తవేంద్ర విష్ణో రను సంచసఞ్చరేమ, / నాకస్య వృష్ఠ మభిసంవసానో వైష్ణవీం లోక ఇహామాద యంతామ్.

కాత్యాయనాయ విద్మహే కన్య కుమారి ధీమహి
తన్నో దుర్గ, ప్రచోదయాత్॥

పుష్పాంజలి గృహాణేదమిష్టసౌభాగ్యదాయిని।
శృతి స్మృతిపురాణాది సర్వవిద్యా స్వరూపిణి॥

Kiron Type Institute

ఓం। రాజాధిరాజాయ ప్రసహ్యసాహినే।
నమో వయం వై శ్రవణాయ కుర్మహే।
స మే కామాన్ కామకామాయ మహ్యం
కామేశ్వరో వై శ్రవణో దదాతు।
కుబేరాయ వై శ్రవణాయ మహారాజాయ నమః॥

ఓం తద్బ్రహ్మ, ఓం తద్వాయుః, ఓం తదాత్మా,
ఓం తత్సత్యం, ఓం తత్సర్వం, ఓం తత్పురోర్నమః।
అంతశ్చరతి భూతేషు గుహాయాం విశ్వమూర్తిషు।
త్వం యజ్ఞ స్త్వం వషట్కార స్త్వమింద్రస్త్వగ్ం రుద్ర స్త్వం,
విష్ణు స్త్వం, బ్రహ్మ త్వం ప్రజాపతిః।
త్వం తదాప ఆపో జ్యోతీ రసోమృతం
బ్రహ్మ భూర్భువస్సువరోమ్।

ఈశాన స్సర్వవిద్యానామీశ్వర స్సర్వభూతానాం
బ్రహ్మాధిపతిర్ బ్రహ్మణోధిపతిర్
బ్రహ్మ శివో మే అస్తు సదాశివోం।
తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యన్తి సూరయః
దివీవ చక్షు రాతతం।
తద్విప్రాసో విపన్యవో జాగృవాన్ స్సమింధతే విష్ణో
ర్యత్పరమం పదం॥

ఋతగ్ం సత్యం పరం బ్రహ్మ పురుషం కృష్ణ పింగళం।
ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వ రూపాయ వై నమో నమః॥
ఓం ఆనందః కర్దమశ్చైవ చిక్లీత ఇతి విశ్రుతాః।
ఋషయస్తే త్రయః పుత్రా స్స్వయం శ్రీదేవి దేవతా॥
పద్మాసనే పద్మఊరు పద్మాక్షి పద్మసంభవే।
త్వ మ్మాం భజస్వ పద్మాక్షి యేన సౌఖ్యం లభామ్యహమ్॥
అశ్వదాయి చ గోదాయి ధనదాయి మహాధనే
ధనం మే జుషతాం దేవి సర్వకామార్థ సిద్ధసిద్ధయే
పుత్రపౌత్ర ధనం ధాన్యం హస్త్యశ్వాజావి గోరథం
ప్రజానాం భవసి మాతా ఆయుష్మంతం కరోతు మామ్
చంద్రాభాం లక్ష్మీమీశానాం సూర్యాభాం శ్రియమీశ్వరీమ్
చంద్రసూర్యాగ్ని సర్వాభాం శ్రీమహాలక్ష్మీ ముపాస్మహే
ధన మగ్నిర్ధనం వాయు ర్ధనం సూర్యో ధనం వసుః
ధనమింద్రో బృహస్పతి ర్వరుణం ధనమశ్నుతే
వైనతేయ సోమం పిబ సోమం పిబతు వృత్రహా
సోమంధనస్య సోమినో మహ్యం దదాతుసోమినీ
న క్రోధో న చమాత్సర్యం న లోభో నాऽశుభా మతిః
భవంతి కృత పుణ్యానాం భక్తానాం శ్రీసూక్తం జపేత్సదా
వర్షంతు తే విభావరి దివో అభ్రస్య విద్యుతః
రోహంతు సర్వబీజా న్యవ బ్రహ్మ ద్విషో జహి

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

పద్మప్రియే పద్మిని పద్మహస్తే పద్మాలయే పద్మదళాయతాక్షి
యా సా పద్మాసనస్థా విపుల కటితటీ పద్మ పత్రాయతాక్షీ
గంభీరా వర్తనాభి స్తనభరణమితా శుభ్ర వస్త్రోత్తరీయా
లక్ష్మీర్దివ్యై ర్గజేంద్రై ర్మణి గణఖచితైః స్నాపితాహేమకుంభైః
నిత్యం సా పద్మహస్తా మమ వసతు గృహే సర్వమాంగళ్య యుక్తా
లక్ష్మీం క్షీరసముద్ర రాజతనయాం శ్రీ రంగధామేశ్వరీమ్
దాసీభూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురామ్
శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవత్ బ్రహ్మేంద్ర గంగాధరామ్
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుంద ప్రియామ్

శుద్ధలక్ష్మీ ర్మోక్షలక్ష్మీ ర్జయలక్ష్మీ స్సరస్వతీ
శ్రీలక్ష్మీ ర్వరలక్ష్మీ శ్చ ప్రసన్నా మమ సర్వదా

పరాంకుశౌ పాశమభీతి ముద్రాం కరై ర్వహంతీం కమలాసనస్థాం
బాలార్క కోటి ప్రతిభాం త్రిణేత్రాం
భజేహ మంబాం జగదీశ్వరీం తామ్

సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే
శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే

మహాదేవ్యైచ విద్మహే విష్ణుపత్నై చ ధీమహి
తన్నో లక్ష్మీః ప్రచోదయాత్

శ్రీ షోడశగౌరీ దేవతాయై నమః –
సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి (దేవి పాదాలముందు చేతిలోని పుష్పం ఉంచాలి)

ప్రార్థనమంత్రం

నృత్త్యైశ్చగీతవాద్యైశ్చ పురాణశ్రవణాదిభిః
రాజోపచారైర్బహుభిఃస్సంతుష్టా బహు సర్వదా॥
దేహిగౌరి సదారోగ్యం పుత్రపౌత్ర ప్రవర్ధనం।
త్వత్పాదపద్మయుగళం పూజయామి హరప్రియే॥

తోర బంధనం:

సర్వమంగళ మాంగల్యే సర్వమంగళదాయినీ।
సర్వ సంపత్కర శీఘ్రంగౌరీదేవి నమోస్తుతే॥

వాయనమంత్రం:

ఏవం సంపూజ్య భక్త్యాచగౌరీదేవీం స్వశక్తితః
దాతవ్యం శోడశాపూపానావాయనంతు ద్విజాయచ
గంధాధిభినలంకృత్య బ్రాహ్మణాయప్రదీయతాం॥

వాయనమంత్రం:

శ్రీగౌరిప్రతిగృహ్ణంతు శ్రీగౌరివై దదాతిచ,
శ్రీగౌరీ తారకోబాభ్యాం మహాగౌర్యై నమోస్తుతే।

ఆత్మప్రదిక్షణమ్:

యాని కాని చ పాపాని జన్మాంతర కృతాని చ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ వదే పదే
పాపోఽహం పాపకర్మాఽహం పాపాత్మా పాపసంభవః

త్రాహిమాం కృపయా దేవి! శరణాగత వత్సలే
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్ కారుణ్యభావేన రక్ష రక్ష మహేశ్వరీ
నమస్తే లోకజననీ నమస్తే విష్ణువల్లభేః
పాహిమాం భక్తవరదే షోడశగౌరీ నమో నమః॥
శ్రీ షోడశగౌరీ దేవతాయై నమః
–ఆత్మ ప్రదిక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

నమస్కారాన్:

యా దేవీ సర్వభూతేషు మాతృరూపేణ సంస్థితా।
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః ॥

క్షమాపణమ్:

ఆవాహనం న జానామి న జానామి విసర్జనమ్।
పూజావిధిం న జానామి క్షమస్వ పరమేశ్వరి॥
సాధువా ఽసాధువా కర్మ యద్యదాచరితం మయా।
తత్సర్వం కృపమా దేవి! గృహాణారాధనం మమ॥
జ్ఞానతోఽజ్ఞానతో వాఽపి యన్మయాఽఽచరితం శివే।
తవ కృత్యమితి జ్ఞాత్వా క్షమస్వ పరమేశ్వరి॥
అపరాధసహస్రాణి క్రియంతేఽహర్నిశం మయా।
దాసోఽయమితి మాం మత్వా క్షమస్వ పరమేశ్వరి॥

పునః పూజా:

శ్రీ షోడశగౌరీ దేవ్యైనమః - ఛత్రం ధారయామి, చామరం వీచయామి, దర్పణం దర్శయామి, గీతంశ్రావయామి, నృత్యం దర్శయామి, వాద్యం ఘోషయామి, ఆంధోళికామారోపయామి, అశ్వానారోపయామి, గజానారోపయామి, సమస్త రాజోపచార, దేవోపచార, శక్త్యుపచార, భక్త్యుపచార పూజాం సమర్పయామి.

(పుష్పం కాని అక్షతలు కాని సమర్పించాలి)

పునరర్ఘ్యం:

అర్ఘ్యం గృహాణి హేరంబి సర్వభద్ర ప్రదాయక।
గన్ధపుష్పాక్షతైర్యుక్తం పాత్రస్థం పాపనాశన॥
శ్రీ షోడశగౌరీ దేవతాయైనమః - పునరర్ఘ్యం సమర్పయామి.

క్షమాపణ సమర్పణం:

(ఈ క్రింది మంత్రములను చెపుతూ అక్షతలు నీటితో కలిపి పళ్ళెములో విడువవలెను)

శ్లో॥ యస్యస్మృత్యాచ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమంబికామ్

శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం సురేశ్వరి।
యత్పూజితం మయాదేవి పరిపూర్ణం తదస్తు మే॥

అనయా ధ్యానావాహనాది షోడశోపచార అష్టోత్తర శతనామ సహస్రనామ పూజయా చ భగవతీ సర్వదేవాత్మికా షోడశగౌరీ సుప్రీతా సుప్రసన్నా వరదాభవంతు. న్యూనతాతిరిక్తం సర్వం సగుణం కరోతు. సర్వం శ్రీ షోడశగౌరీ పరదేవతార్పణమస్తు. (అక్షితలు నీళ్లు పళ్ళెంలో విడిచి పెట్టాలి)

సాష్టాంగనమస్కారం:

ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచసా తథా
పదాభ్యాం కరాభ్యాం కర్ణాంభ్యాం ప్రణామోష్టాంగ ముచ్యతే

(అని చదువుతూ సాష్టాంగ నమస్కారం చెయ్యాలి)

(సాష్టాంగ నమస్కారం చేసిన తర్వాత అమ్మవారి 'తీర్థం' సేవించాలి)

"అకాల మృత్యుహరణం సర్వ వ్యాధి నివారణం
సమస్తపాపక్షయకరం షోడశగౌరీ పాదోదకం పావనం శుభమ్"

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దేవుని వద్దగల అక్షతలు, పుష్పములు శిరస్సున ధరించ వలెను)

అనేన చతుష్షష్ట్యుపచార పూర్వక శ్రీదేవీ మహాపూజనేన
శ్రీభగవతీ సర్వాత్మికా,
షోడశగౌరీ సుప్రీత సుప్రసన్నా వరదా భవతు.
సహస్ర పరమాదేవి శతమూలా శతాంకురా
సర్వగ్ంం హరతుమే పాపం దూరాద్దుస్వప్న నాశనీ.
- శ్రీషోడశగౌరీ - ప్రసాదం శిరసా గృహ్ణామి.

ఫలం:

శ్లో॥ ఇదం ఫలం మయాదేవ స్థాపితం పురతస్తవ।
తేన మే సఫలావాప్తిర్ భవేజ్జన్మని జన్మని॥

(ఫలం సమర్పయామి)

ఉద్వాసన:

ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్।
తేహనాకం మహిమానస్సచంతే యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః
గచ్ఛ గచ్ఛ సురశ్రేష్ఠ స్వస్థాన పరమేశ్వర।

ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం పునరాగమనాయ చ॥
యాంతుదేవగణాః సర్వే పూజామాదాయ మామకీమ్।
ఇష్టకామ సమృద్ధ్యర్థం పునరాగమనాయ చ॥

(ఈ క్రింది శ్లోకము చెపుతూ అక్షతలు, నీరు కలిపి పళ్లెములో విడువవలెను)

నమోఽ స్త్వనంతాయ సహస్రమూర్తయే
సహస్రపాదాక్షిశిరోరుబాహవే।
సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే
సహస్రకోటీ యుగధారిణే నమః॥
శ్రీ షోడశగౌరి దేవతాం-యథాస్థానం ప్రవేశయామి
-శోభనార్థం పునరాగమనాయ చ

- - - = - - -

శ్రీ షోడశ గౌరీ వ్రత కథారంభః

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకుండగు భగవంతుని సృష్టిలో శ్రేష్ఠంబగు ఇబ్భరతఖండంబున నుత్తర భాగమునందు ఆర్యావర్తమను పుణ్యభూమి యొప్పుచుండు. అందు ప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణ సమా ధ్యష్టాంగ యోగ నిష్ఠాగరిష్ఠ హరిహర పూజా మకరంద పానావందతుందిల హృదయారవింద మౌనివర్య దివ్యాశ్రమ విలసితంబునగు నైమిశారణ్యంబు వెలయుచుండు. అందనేక ధర్మశాస్త్ర పురాణేతిహాసంబుల జెప్పు పౌరాణికుండగు సూతుండు శౌనకాది ఋషుల కనేక శాస్త్రంబులు బోధించుచుండును.

ఒక నాడు శౌనికాది ఋషులు, సూతుని గాంచి స్వామీ ఈ భరతఖండమునందు మానవులు అన్యోన్య దాంపత్యము గడుపుచు పుత్ర పౌత్రాదులతో సుఖంబుగానుండుటకు ఉపకరించు ఏదేని వ్రతమును ఆనతీయమని వేడగా, సూతుడు శౌనికాది ఋషులను గాంచి తొల్లి కైలాసంబున కుమారస్వామి పరమేశ్వరుని చేరి మీరు కోరిన విధముగనే భూలోకంబున ప్రజలు పుత్ర పౌత్రాదులతో సుఖంబుగా జీవించుటకు చేయదగు వ్రతమును ఆనతీయమని అడిగెను. అందుకు ఈశ్వరుడు సంతసించి కుమారా మంచి ప్రశ్న అడిగితివి. అన్ని సంపదలు, పుత్ర పౌత్రాదులతో కూడిన సుఖ సంసార జీవితము గడుపుటకు చేయవలసిన "స్వర్ణగౌరీ (షోడశగౌరీ) అను వ్రతం ఒకటి కలదు, దానిని విశదీకరించెద నని పలుకగా, తండ్రీ తొల్లి ఈ వ్రతమును ఎవరు ఆచరించిరి, ఆ వ్రత విధానమెట్టిదో వివరింపమని కోరగా నా పార్వతీవల్లభుడు ఈ విధముగా చెప్పదొడంగెను. ఆ వ్రతవిధానమును నేను మీకు తెలియజేయగలవాడను అని సూతమహాముని శౌనకాదులను తెల్పిన విధంబెట్టిదనిన...

స్వర్ణగౌరీ వ్రతమును భాద్రపద శుద్ధ తదియనాడు అనగా వినాయకచవితి ముందు రోజు జరుపుకొనవలెను.

అలనాడు త్రేతాయుగంబునందు 'ధర్మవర్తి' అను మహనీయుడు, శాంతికాముకుడు, భగవద్భక్తుడు అయిన

మహాజ్ఞాని వుండెడివాడు. ఆతనికి 'చల్లమ్మ, మల్లమ్మ' అను ఇద్దరు కుమార్తెలు గలరు. వారు మిక్కిలి అందగత్తెలు. ఆ అంగనల అద్భుత సౌదర్య విషయం తెలిసి మగధ దేశపు రాజు వారిని చూచుటకు విచ్చేసిన వాడై, వారి అందచందాలకు ఆకర్షితుడై వారిని వివాహమాడెను.

ఆ లలనామణులకు ఆకశ్మికంగా వచ్చిన రాణుల హోదాతో చల్లమ్మ మిక్కిలి అహంకారపూరితురాలు కాగా, మల్లమ్మ తన పూర్వస్థితిలో వలెనే భగవద్భక్తిని విడనాడక శాంతి స్వరూపురాలై కాలమును గడుపుచుండెను. కాలగమనము ఆగదుకదా! భాద్రపద మాసం రాగానే భాద్రపద శుద్ధ తృతీయ తిధినాడు యధావిధిగా మల్లమ్మ షోడశగౌరీ వ్రతము చేసుకొనుటకు సన్నద్ధురాలుకాగా, ఇది చూసిన చల్లమ్మ, మల్లమ్మను వింతగా చూస్తూ, వెక్కిరిస్తూ మనము మహారాణులము, మనకు ఈ వ్రతములతో పనియేమి, మనము కావాలనుకున్న ప్రతీదీ మన కాళ్లదగ్గిరకు వస్తాయి, మనకు ఇంకనూ ఈ వ్రతములు చేయుట వలన ప్రయోజనము లేదు, అనవసరము అని ఈసడిస్తూ మాట్లాడినది. ఈ మాటలు వినిన రాజుకు చల్లమ్మ మీద మక్కువ పెరగసాగెను. కాని ఆతనికి తెలియకుండానే ఆరాజుగారి ధనాగారము బక్కచిక్కసాగెను. ఆస్తులు తరగసాగెను. పశుసంపద పులుల వాతపడి మరణించసాగెను. ఇది గాంచిన చల్లమ్మ మిక్కిలి

అసంతృప్తిని పొందినదై మల్లమ్మ నివాసమునకేగగా, అక్కడ మల్లమ్మ ప్రాసాదమునందు యథావిధిగా పూర్వమువలెనే వున్న ధన కనక వస్తువాహనములను చూసి అసూయ చెందసాగెను. అంతేకాక పూర్వమువలె రాజు తననుకాక మల్లమ్మను ఎక్కువ ఇష్టపడుటను గాంచెను. అసూయ అసంతృప్తికి మార్గమగును. దీనికితోడు ఇతఃపూర్వమువలె బంధుమిత్రులు తనను చేరవచ్చుటగాని, మాట్లాడుటగాని చేయరారైరి.

చల్లమ్మ తన పరిస్థితికి తానే వగచుచు అంతఃపురము వదలి అడవి మార్గముపట్టి పోసాగెను. ఆవిధముగా అడవులు పట్టి తిరుగుచున్న చల్లమ్మకు 'కష్టములందుగాని భగవంతుడు గుర్తుకురాడన్నట్టుగా' గౌరీదేవి గుర్తుకురాగా ఆమె దర్శనభాగ్యము పొందగోరినదై కనిపించిన ప్రతి చెట్టును, పుట్టను అడుగుచూ ముందుకుసాగదొడంగెను. ఈ వెతుకలాటలో భాగంగా ఎదురుగా కనిపించిన ఒక రాయిని అడుగగా

తాను గౌరీదేవిని చూడలేదని చల్లమ్మకు కనిపిస్తే తాను ఆవిధంగా రాయిగా పడివుండటానికి కారణం తెలుసుకోమని ఆరాయి జవాబు చెప్పెను. చల్లమ్మ గౌరీదేవి ని దర్శింప తలంపుతో ముందుకు సాగుతూ మార్గమధ్యమున ఫలపుష్పములులేని కుతజ చెట్టును, మిక్కిలి వేడిగా ఉన్న ఒక పాత్రను, పక్షులులేని ఒక సరస్సును, పూవులులేని 'మాధవీలత' అను తీగను, పాలు

ఇవ్వలేని గేదెను, పెండ్లికాని కన్నెపిల్లను, ఒక మొద్దు(దుంగ)ను, నీరు దొరకని ప్రదేశంలో ఉన్న వేటగాడిని, మేకను, గాడిదను, ఏనుగును; నరసంచారంలేని గ్రామాన్ని, ఎవరూ ముట్టని గడ్డిని, పాలను, ధాన్యరాశులను గాంచెను. చల్లమ్మ గౌరీదేవిని అన్వేషిస్తూన్న సంగతి తెలిసి, ఇవి అన్నియు కూడా అవి ఆయా స్థితులలో ఉండటానికి గల కారణాన్ని గౌరేదేవిని అడిగి తెలుసుకోమని వేడుకొనెను.

చల్లమ్మ ఆ విధంగా ముందుకుసాగుతూ, కడుదూరము ప్రయాణించుట వలన ఆకలిదప్పులకు ఓర్వలేక స్పృహను కోల్పోయినది. చల్లమ్మ పరిస్థితి గాంచిన కరుణాతరంగిణి అయిన గౌరీదేవి చల్లమ్మను ఇంకనూ బాధించుటకు ఇష్టపడక, ఆమెకు ప్రత్యక్షమయినది.

గౌరీదేవీ కరుణాకటాక్షవీక్షణములచేత చల్లమ్మకు కలిగిన ఆకలి దప్పులు, అలసట, శరీరమునకైన గాయములు అన్ని మటుమాయము కాగా, చల్లమ్మ గౌరీదేవి దర్శనభాగ్యముతో పులకించినదై ఆమెను గాంచిన భక్తిపారవశ్యంతో "నమస్తే గిరిజామాత్రే, లోకమాత్రే నమోనమః। నమస్తే లోక సాక్షిణియే తుభ్యం భూయో భూయో నమః" అని గౌరీదేవిని ప్రార్థించగా; గౌరీదేవి ప్రార్థనకు పులకించినదై "చల్లమ్మా నీ బాధలు తొలగిపోగలవు, నీకు అనేక సిరిసంపదలను ఒసంగుచున్నాను,

పుత్రపౌత్రాదులతో సుఖంబునొందెదవు అని దీవించెను.

చల్లమ్మ ఆ తల్లిని అనేక విధముల కీర్తించినదై, తనకు మార్గమధ్యములో కనిపించిన వాటి విషయం వివరిస్తూ, అవి ఆ స్థితికి రావడానికి గల కారణం తెలియజేయమని వేడుకొనినది.

అందుకా ఆతల్లి ఈ విధంగా బదులిడసాగెను.

ఏ భార్య తన భర్తను గౌరవించలేదో ఆమె రాయిగా మారినదని తెలియజేసెను.

మిక్కిలి సంపదలు కలిగివుండియు ఏ దైవకార్యములు చేయక, ఎవరికి ఏవిధమైన దానధర్మములు చేయకుండా వుండుటవలన ఫలపుష్పములులేని కుతుజ వృక్షముగా మారినదని –

అన్నీ వుండి కోడలికి తిండిబట్ట ఇవ్వక బాధపెట్టిన అత్తగారు అరణ్యంలో మిక్కిలి వేడిగా వున్న పాత్రగా మారినదని –

పరులకు త్రాగుటకు గుక్కెడు నీరు కూడా ఇవ్వని బ్రాహ్మణుడు ఎవరికి ఉపయోగపడని చెరువుగా మారాడని –

ఏ స్త్రీ తనకు అవకాశమున్నప్పటికి భగవంతుని పూజా పుష్పములతో పూజింపక, పరులకు ఏమియు ఇవ్వక తన జీవితమును సాగించినదో ఆ స్త్రీ పూవులు లేని మాలతీలతగా మారినదని –

పూజలు, వ్రతములు, ఉపవాసములు చేయని రాణి పాలులేని గేదెగా మారినదని –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్
Kiron Type Institute

ఏవో కుంటిసాకులతో తల్లితండ్రులు తెచ్చిన సంబంధమును కాదన్న కన్నెపిల్ల, అడవిలో పెళ్లికాని కన్నెపిల్లగా మారినదని –

వేదవిద్యలు అభ్యసించిన బ్రాహ్మణుడు, చెడుగా మాటాడకూడని మాటలు మాట్లాడడంవలన అడవిలో దుంగగా మారాడని –

తన వినోదం కోసం సాధుజంతువులను వేటాడిన రాజు అడవిలో నీరు దొరకని ప్రాంతంలో వేటగాడుగా మారాడని –

దుష్టపరిపాలన సాగించిన రాజు అడవిలో గాడిదగా మారాడని – లంచాలు బాగాతీసుకుని తప్పుడు తీర్పులు ఇచ్చిన న్యాయవాది అడవిలో ఏనుగు గామారాడని –

పంటపొలాలు వుండికూడా ఎందుకు పనికిరాని బీడు భూములను దానం చేసిన కారణంగా ఒక రాణి నీరు లేనిచోట ఆవుగా జన్మించినది,

సరిఅయిన సదుపాయాలు లేని గ్రామాన్ని దానమిచ్చిన కారణంగా మరొక రాణి నరమానవులు నివసించని గ్రామంగా మారినదని,

చెప్పేటందుకే ఉన్నాయి నీతులు అనేచందంగా తన ఇంటిని బాగుచేసుకోలేని ఒక ప్రబుద్ధుడు దారేపోయేవాళ్లను గురించి రక రకాలుగా మాట్లాడిన కారణంగా ఎవరూ తినని గడ్డిగా మారాడని – ధనవంతుడై వుండికూడా పరులకు పైసా దానం చేయని పిసినారి ఎవరూ ముట్టని ధాన్యరాసులుగా మారాడని,

తనదగ్గిర పాలుఉండి బిడ్డడికి పాలుపట్టని తల్లి ఎవరూముట్టని పాల పాత్రగా మారిందని,

వారి వారి పూర్వజన్మ సుకృతం కారణంగా ఈజన్మలో వారి వారి పాపఫలాలు అనుభవించడానికి ఆయా రూపాలు పొందారని గౌరీదేవి అడవిలో చల్లమ్మకు కనపడిన వారి, వారి పూర్వవృత్తాంతాలు తెలియజేసింది.

తదనంతరం దేవి షోడశగౌరీ వ్రతం ఆచరించే విధానం తెలియజేస్తూ ఈ వ్రతాన్ని భాద్రపద మాసం మూడవరోజున అనగా భాద్రపద శుద్ధ తదియ నాడు జరపాలని, నేలమీద 16 రంగురంగుల ముగ్గులు పెట్టి ఒక్కొక్క ముగ్గు మీద ఒక్కొక్క దీపాన్ని వెలిగించాలని, 16 సార్లు నమస్కరిస్తూ 16 ప్రదక్షిణాలు చేయాలని, 16పోగులు కలిగిన తోరనాన్ని మగవారు కుడిచేతికి, ఆడవారు ఎడమచేతికి ధరించాలని, 16రకాల పిండివంటలు చేసి ముత్తయిదువు వాయనం ఇవ్వాలని తెలియజేసింది.

ఈ విధంగా 16సంవత్సరాలు ఈ వ్రతం చేయాలని తెలియజేసింది. 16వ సంవత్సరం 32 చాటలలో (16జతలు) 16రకాల పిండివంటలతో నింపి 16మంది ముత్తయిదువులకు "జయదేవి జగద్వందేః జయ శంకర వల్లభే, పూజం గృహాణ మత్ ప్రియతేః సఫలం మద్రత్వంకురు" అనే శ్లోకాన్ని ఫఠిస్తూ దానాం ఇవ్వాలని తెలియజేసింది.

 తదనంతరం పూజచేసిన గౌరీదేవి విగ్రహాన్ని ఏనుగుమీద (అవకాశాన్నిబట్టి) ఈ శ్లోకమును పఠిస్తూ

"సైకతైరగతాసి త్వమ్ సైకతేనవర్ధసే,

తద్దైవ సైకతం గచ మమ్ సిద్ధిమ్ ప్రయచ్ఛమే" –

– ఇసుక ఉన్న ప్రాంతానికి తీసుకువెళ్లి తిరిగి తీసుకురావాలి.

ఈ విధంగా వ్రతవిధానాన్ని తెలియజేసి గౌరీదేవి అంతర్ధానమైనది.

చల్లమ్మ వెనుదిరిగి అంతఃపురం ప్రవేశించి ప్రతి సంవత్సరం షోడశ గౌరీ వ్రతం చేస్తూ పుత్రపౌత్రాభివృద్ధిగా సుఖసంతోషాలతో పదికాలాలపాటు జీవించి అంత్యమునందు గౌరీదేవి సన్నిధికి చేరుకుంది.

అని సూతుమహర్షి శౌనకాదులకు షోడశ గౌరీ వ్రత విధానాన్ని వ్రత మహాత్యాన్ని తెలియజేస్తూ, మరొక వృత్తాంతాన్ని కూడా విసదీకరిస్తాను సావధానులై వినండి అని చెపుతూ..

పూర్వము సరస్వతీ నదీ తీరంలో 'విమలము' అనే పేరుగల రాజ్యానికి 'చంద్రప్రభుడు' రాజుగా ఉండెను. ఈయనకు ఇద్దరు భార్యలు. పెద్దభార్య యందు ఈయనకు ప్రేమ ఎక్కువ. ఒకనాడు మహారాజుగారి వేటకు చాలాదూరం వెళ్లి ఒక చెట్టు దగ్గర అనేక మంది స్త్రీలను చూచాడు. వారు ఆ చెట్టు క్రింది భక్తిపూర్వకంగా ఏదో వ్రతం చేస్తూ ఉండటం చూచి, వ్రతము పూర్తిఅగు వరకువేచి

ఉండి, ప్రసాదమును స్వీకరించి, వారు చేయుచున్న వ్రతం షోడశగౌరీ వ్రతం అని తెలుసుకొని, ఆ వ్రతం చేయు విధానమును, దాని ఫలమును వారివలన తెలుసుకుని, అక్కడే శ్రద్ధాభక్తులతో ఆ స్త్రీల సహకారంతో ఆ వ్రతమును పూర్తిచేసి, వ్రతంలో భాగంగా పదహారు గ్రంధులు (పదహారు పోగులు) కల తోరమును తన కుడిచేతికి కట్టుకొని అంతఃపురం ప్రవేశించిన అనంతరం తాను అడవిలో చూసిన, వ్రతమును, వ్రతవిధానమును తన భార్యలకు విశదీకరించెను. పెద్ద భార్య చంద్రప్రభుని చేతికి ఉన్న తోరముని చూచి అపార్థం చేసుకొని, దుర్భాషలాడుతూ, దానిని త్రెంపి తోట లోనికి విసిరి వేయగా, ఆ తోరము ఒక ఎండి పోయిన చెట్టు మీద పడగానే ఆ చెట్టు వెంటనే చిగుర్చెను. ఇది అంతయూ గమనిస్తున్న రాజుగారి చిన్న భార్య ఆశ్చర్యము చెంది ఆతోరము తీసుకొని తాను కట్టుకొనెను. ఆ ప్రభావము చేత అంతవరకు పెద్ద భార్యపై మక్కువ కలిగిన రాజు చిన్న భార్యకు దగ్గర కాసాగెను. అంతేకాక తన చేతి నున్న తోరమును విసిరివేసిన కారణంగా పెద్దభార్యను అడవుల పాలు చేసెను.

పెద్దభార్య అడవులలో అనేక కష్టములు పడుతూ దిక్కుతెలియని స్థితిలో ఏడ్వదొడంగెను. పెద్దభార్య ఏడ్చుట చూచి గౌరీదేవి ఆమెపై కరుణ చెంది ఆమెకు సాక్షాత్కరించెను.

గౌరీదేవిని గాంచిన పెద్దభార్యకు జ్ఞానోదయమై మహాగౌరికి నమస్కరించుచూ "జయదేవి నమస్తుభ్యం జయభక్త వరప్రదే!" అని పరిపరి విధములుగా గౌరీ దేవిని ప్రార్థించి తన తప్పులను క్షమింపమని వేడుకొనెను. కరుణామయి అయిన గౌరీదేవి అనుగ్రహమును పొంది స్వర్ణగౌరీ వ్రతం చేసి, ఇహలోకమున పుత్ర పౌత్రాదులతో అన్ని విధములైన సౌభాగ్య సుఖములను పొంది చివరకు ఆ దేవి సన్నిధికి చేరెను. అని సూతమహాముని శౌనకాదులకు షోడశగౌరీ వ్రత మహిమను వివరించెను.

సర్వేజనా శుఖినోభవన్తు : సమస్త సన్మంగళాని భవన్తు

షోడశగౌరీ వ్రతం, వినాయకచవితి రెండు ప్రక్క ప్రక్కన రావడానికి మరొక నానుడి కూడా వుంది.

భాద్రపద శుద్ధ తదియ నాడు పార్వతీదేవి పుట్టింటికి వచ్చినట్లు, భాద్రపద శుద్ధ చవితి నాడు వినాయకుడు అమ్మమ్మగారింటికి వచ్చి తల్లిని తీసుకుని కైలాసం చేరినట్లుకూడా చెపుతూ వుంటారు.

ఓం శాంతిః శాంతిః శాంతిః

. . . .

క్షమా ప్రార్థన

విసర్గ బిందు మాత్రాణి పదపాదాక్షరాణి చ ।న్యూనాని చాతిరిక్తాని క్షమస్వ పరమేశ్వర। అపరాధ సహస్రాణి క్రియంతేఽహర్నిశం మయా। తాని సర్వాణి మే దేవ క్షమస్వ పురుషోత్తమ ॥ మధ్యే, మధ్యే మంత్ర తంత్ర స్వర వర్ణ ధ్యాన నియమ

న్యూనాతిరిక్త లోప దోష ప్రాయశ్చిత్తార్థం

అచ్యుతానంత గోవింద నామత్రయ మహామంత్ర జపం

కరిష్యే ॥

ఓం అచ్యుతాయ నమః। // ఓం అనంతాయ నమః। // ఓం గోవిందాయ నమః

విష్ణుర్ విష్ణుర్ విష్ణుహుః।

కాయేన వాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాఽఽత్మనా వా ప్రకృతేః స్వభావాత్।

కరోమి యద్యత్ సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి॥

// సర్వం శ్రీపరమేశ్వర చరణారవిందార్పణమస్తు //

- - - - - -



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–
944 044 9650, 994 994 1430)